# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 179 | వరంగల్ | శనివారం, 04 ఏప్రిల్ 2026 | పేజీలు : 02


# పర్యాటక క్షేత్రంగా తేజావత్ తండా

- ఆలయం వైపు శరవేగంగా అభివృద్ధి పనుల పరుగులు
- పూర్తి కావస్తున్న సీసీ రోడ్డు, విద్యుత్ పనులు
- వెలుగులోకి తెస్తే మరింతగా అభివృద్ధి

## సేవాలాల్ కొలువుదీరిన తండా ఇది





**(ధీరావత్ శ్రీను నాయక్, సీనియర్ జర్నలిస్టు):**

ప్రకృతి రమణీయత, ఆధ్యాత్మిక నిశ్శబ్దం, భక్తి పారవశ్యం.. ఈ మూడింటి కలయికే తేజావత్ తండా గుట్టపై వెలిసిన సద్గురు సేవాలాల్ మహారాజ్ క్షేత్రం. ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ (మాధవపురం) పరిధిలోని ఈ ప్రాంతం ఇప్పుడు ఒక అద్భుత ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. లంబాడీల ఆరాధ్య దైవం, అహింసా మార్గదర్శి సద్గురు సేవాలాల్ మహారాజ్ స్వయంభువుగా ఇక్కడ వెలవడం ఈ ప్రాంతానికే గర్వకారణంగా మారింది. సమీపంలోని గుట్టలు ఒకప్పుడు కేవలం పచ్చని ప్రకృతికి నిలయాలు. కానీ, అక్కడ సేవాలాల్ మహారాజ్ పాదముద్రలు, ఆధ్యాత్మిక ప్రకంపనలు ఉన్నాయని గుర్తించిన భక్తులు ఆ కొండపై దైవ ప్రార్థనలు ప్రారంభించారు. చూస్తుండగానే ఆ గుట్ట "జై సేవాలాల్" నామస్మరణతో మారుమోగిపోయింది.

**అభివృద్ధి పథంలో.. ఎమ్మెల్యే సహకారం**

ఏ పుణ్యక్షేత్రమైనా భక్తులకు కనీస సౌకర్యాలు ఉన్నప్పుడే దాని వైభవం నలుదిశలా వ్యాపిస్తుంది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక సర్పంచ్ ఇస్లావత్ ఈశ్వరి శంకర్ నాయక్, ఆలయ అభివృద్ధిని తన భుజస్కంధాలపై వేసుకున్నారు. కష్టతరమైన ప్రయాణానికి సీసీ రోడ్డు విముక్తి కలిగించింది.. ఒకప్పుడు గుట్టపైకి వెళ్లాలంటే రాళ్లు, రప్పల మధ్య ఎంతో ఇబ్బంది పడాల్సి వచ్చేది. సర్పంచ్ ఈశ్వరి శంకర్ నాయక్ ప్రత్యేక చొరవతో, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో ఆలయానికి వెళ్లేందుకు సుమారు లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్డును మంజూరు చేయించి నిర్మించారు. దీంతో వృద్ధులు, పిల్లలు సైతం సులభంగా సేవాలాల్ మహారాజ్ దర్శనానికి వెళ్లే అవకాశం కలిగింది. గుట్టపై రాత్రి వేళల్లో భక్తులు భయపడకుండా ఉండేందుకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.

**విశ్వ గురువు..మన సంస్కృతి**

సద్గురు సేవాలాల్ మహారాజ్ కేవలం ఒక తెగకు చెందిన దైవం కాదు.. ఆయన విశ్వగురువు. అడవిని ప్రేమించాలని, జీవహింస చేయరాదని, సత్యం పలకాలని ఆయన బోధించిన సూత్రాలు నేటి సమాజానికి ఎంతో అవసరం. తేజావత్ తండాలో వెలిసిన ఈ ఆలయం ఆ మహనీయుని సిద్ధాంతాలను ప్రచారం చేసే ఒక గొప్ప వేదికగా మారుతోంది. ఇక్కడ జరిగే భోగ్ బండార్ కార్యక్రమాలు, లంబాడీ సంస్కృతి ఉట్టిపడేలా సాగే నృత్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేసేలా ప్రతి ఏడాది వేడుకలు ఉంటాయని గ్రామ పెద్దలు నిర్ణయించారు.



## ముడుపుల తొట్టెలు.. వరాలకు సూచికలు!

జనగామ జిల్లా పాలకుర్తి లోని సోమేశ్వరాలయంలో సోమేశ్వరుడు.. లక్ష్మీనరసింహుడు స్వయంభువులుగా వెలిశారు. భక్తుల పాలిట వారు కొంగు బంగారమై నిలుస్తున్నారు. సంతానం కలగని భక్తులు ఆలయంలో స్వామివార్లకు పూజలు చేసి గుట్ట పైనున్న రావి చెట్టుకు తొట్టెలు, ముడుపులు కడుతుంటారు. ఇలా చేస్తే కోరికలు నెరవేరడంతో పాటు సంతాన ప్రాప్తి భక్తుల ప్రగాఢ విశ్వాసం. వాటిని సంతాన తొట్టెలు అని కూడా పిలుస్తుంటారు. ఎంతో మహిమ గలవని భావిస్తుంటారు. భక్తులు ఇంకెందుకు ఆలస్యం వెంటనే ఆలయానికి వెళ్లి తొట్టెలు, ముడుపులను స్వామివారికి సమర్పించండి.

*- పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి*

## పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద తొలి రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని GMPS ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, జిఎంపిఎస్ మండల అధ్యక్షులు గుడెల్లి కొమరయ్య, బొమ్మరబోయిన శివ, దూదిమెట్ల యాకేష్ యాదవ్, కోట రాజు, బొమ్మరబోయిన బిక్షపతి, నాయిని కనకయ్య, బొల్లి అంజయ్య, కోట దామోదర్, ఎల్లంల అనిల్, కోట శ్రీను, బట్టు వెంకన్న, బుల్లి కొమరయ్య, కోట వివేక్, పులిగిల్ల గంగరాజు, ఆది వీరన్న, కోట చిన్న లింగన్న, తదితరులు పాల్గొని జయంతి ఉత్సవాలను జరిపారు.






# పోలీస్ డ్యూటీ మీట్‌లో పీఆర్వో మోహన కృష్ణ రాణింపు

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** 69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ రాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో పి. ఆర్. ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో సత్తా చాటారు. ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు. ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.




# పాలకుర్తిలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాలు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా నియోజకవర్గ కేంద్రంలోని పాలకుర్తిలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాలు, వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చి ఫాదర్ రాజా పెంటారెడ్డి ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు శిలువ నాటకంతో ప్రదర్శన చేపట్టారు. చర్చి నుంచి రాజీవ్ చౌరస్తా వరకు ప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శన క్రైస్తవ భక్తులు, పట్టణవాసులను కట్టిపడేసింది.

# గిర్నితండా అంగడికి రూ.45 వేలు ఆదాయం



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలంలో గిర్నితండా గ్రామంలో ఉన్న అంగడిని సర్పంచ్ సుధీర్ నాయక్ అంగడి వేలం ప్రారంభించారు. అంగడిని వేలం నిర్వహించగా ధరావత్ రాజేష్ నాయక్ 45000/లకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ నాయక్ మాట్లాడుతూ అంగడిలో వచ్చే వర్తకులకు విక్రయదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, గిర్నితండా గ్రామ ఉపసర్పంచ్ సోమన్న, మొండ్రాయి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ మల్లేష్, నాయకులు హేమని నాయక్, స్వామి, నెహ్రూ నాయక్, సూర్య, కృష్ణమూర్తి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు మీ సేవలు బంద్!

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి నుంచి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కోసం ఈ తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కావడానికి 36 గంటల సమయం పట్టనుంది. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో, మీ సేవలు సోమవారం ఉదయం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని నిర్వాహకులు ప్రజలకు సూచించారు.



# రాజా రవివర్మ చిత్రం అరుదైన రికార్డు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ప్రముఖ భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ చిత్రం అరుదైన రికార్డును సృష్టించింది. యశోద, చిన్ని కృష్ణుడు ఉన్న ఆయన గీసిన ఆయిల్ పెయింటింగ్ రూ.167.20 కోట్లకు అమ్ముడయింది. ముంబైలో 'సాఫ్రోనా' సంస్థ ఈ ఆన్లైన్ వేలం నిర్వహించగ.. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా MD డాక్టర్ సైరస్ ఎస్ పూనావాలా ఈ చిత్రాన్ని సొంతం చేసుకున్నారు.



# విద్యుత్ సమస్యకు పరిష్కారం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గౌడ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న low voltage సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గ్రామ సర్పంచ్ కి దృష్టికి తీసుకెళ్లారు. వారు తక్షణమే స్పందించి AE కి సమాచారం అందించి సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో ప్రస్తుతం ఆ సమస్యను విజయవంతంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, 11వ వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ కి గౌడ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పట్ల ఇలానే వెంటనే స్పందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341